**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.09-02-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/107- విజయవాడ నగరపాలక సంస్థలో సూపరింటెండెంటుగా పనిచేయుచున్న శ్రీ యం.వి.పూర్ణచంద్రరావు ది.01-12-2011న గల తన లేఖలో తాను గూడూరు మునిసిపల్ కమీషనరుగా ఓన్ పే పై పనిచేయుచూ ది.31-10-11వ తేదీ నాటికి స్వచ్ఛంధ పదవీ విరమణ కొరకు గవర్నమెంటు వారికి అర్జీదాఖలుపర్చగా, గవర్నమెంటు వారు జి.ఓ.ఆర్.టి. నెం.1559, తేది.30-11-2011 నందు కమీషనరుగా తన సర్వీసులను విత్‌డ్రా చేస్తూ విజయవాడ నగరపాలక సంస్థకు తిరిగి పంపినారనియూ అందువలన తను ది.29-02-2012 న స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

తదుపరి స్వచ్ఛంధ పదవీ విరమణ గురించి ఇంకొకసారి పునరాలోచన చేసుకోనవలసినదిగా ఈ ఆఫీసు ఎండార్సుమెంటు Rc.C1-148958 / 2011, తేది.20-11-2011 నందు శ్రీ యం.వి.పూర్ణచంద్రరావు, సూపరింటెండెంటు వారికి తెలుపగా, ది.31-12-2011 న గల అర్జీ నందు తన స్వచ్ఛంద పదవీ విరమణ గురించి పునరాలోచన ఏమియూ లేదని తెలుపుతూ ది.29-02-2012న స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

శ్రీ యం.వి.పూర్ణచంద్రరావు, సూపరింటెండెంట్ ఈ ఆఫీసు నందు ది.17-01-1978న ఉద్యోగములో చేరి 34 సంవత్సరములు సర్వీసు పూర్తి చేసియున్నారు. మరియు వారిపై ఎటువంటి అభియోగములు, బకాయిలు, క్రిమినల్ కేసులు లేనందున రివైజుడు పింఛను రూల్సు, 1980లోని రూలు నెం.44 ప్రకారము వారిని ది.29-02-2012 సాయంత్రము నుండి స్వచ్ఛంధ పదవీ విరమణ చేయుటకు అనుమతించుటకుగాను కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C1-148958/2011).

2/108- ది.19.12.2011 తేది గల శ్రీ వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు వారి విన్నపములో పేద ప్రజల విద్యాభ్యాసము నిమిత్తము ఎటువంటి లాభాపేక్ష లేకుండా 1992లో మాచవరం డౌన్ యందు నార్ల వారి వీధి యందు 300 చదరపు గజముల స్థలములో "రేగుల అనురాధ విధ్యాభవన పాఠశాల" నడుపుచున్నామని ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు B.R.T.S. రోడ్డు నిర్మాణము నిమిత్తము సదరు భవనమును కూల్చివేయుట జరిగినదని దానిపై హై కోర్టుకు వెళ్ళి W.P.No.12846/2009 ప్రకారము స్టే తెచ్చుకొనుట జరిగినదని తెలియజేసినారు. తదుపరి 06.05.2010న గల వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి విన్నపములో నగరపాలక సంస్థ పాఠశాల ఏదైనా పాఠశాలకు రేగుల అనురాధా నగరపాలక సంస్థ పాఠశాలగా నామకరణము చేసినట్లయితే స్టే అర్డరును ఎత్తి వేయుటతో పాటుగా ఎటువంటి నష్ట పరిహారమును తాము ఆశించమని తెలియజేసిన దానిపై ది.01-07-2010 తేదీనా టి కౌన్సిల్ తీర్మానము ననుసరించి " రేగుల అనురాధ నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూలు"గా నామకరణము చేయుచూ ఆర్.సి.ఇ1-125889/2010 తేదీ.05-08-2010న ఉత్తర్వులు జారీ చేయుట జరిగినది. తదుపరి స్థానిక ప్రజల నుండి అభ్యంతరములు తెలియజేసినదానిపై వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు APIIC కాలనీ వెల్ఫేర్ ఆసోసియేషన్ వారిని కలసి సదరు కాలనీ యందలి నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూలుగా నామకరణము చేయుటకు అంగీకరించవలసినదిగా కోరిన దానిపై కాలనీ అసోసియేషన్ వారు వారి యొక్క నిరభ్యంతరము తెలిపినారని కావున సదరు APIIC కాలనీ యందు వున్న జవహార్ ఆటోనగర్ వర్కర్స్ కాలనీ నగరపాలక సంస్థ ఎలిమెంటరీ స్కూలుకు " రేగుల అనురాధా నగరపాలక సంస్థ ప్రాధమిక పాఠశాలగా"పేరు మార్పు చేయవలసినదిగా కోరినారు.

అందుపై జవహార్ ఆటోనగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఆక్యుపెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సదరు స్థానికముగావున్న నగరపాలక సంస్థ పాఠశాలకు "రేగుల అనురాధా నగరపాలక సంస్థ ప్రాధమిక పాఠశాలగా" పేరు మార్చుటకు తమకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేయుచూ వారి అనుమతి లేఖ ఇచ్చినారు. ఈ మద్య కాలములో హై కోర్టులో నడుచుచున్న W.P.No.12846/2009 అను దావాను సదరు పిటీషనరు ఉపసంహరించుకొని యున్నారు(తేది:04-10-2010 నాటి ఉత్తర్వుల ప్రకారము).

కావున వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు కోరిన విధముగా జవహర్ ఆటోనగర్ వర్కర్స్ కాలనీ నగరపాలక సంస్థ పాఠశాలకు "రేగుల అనురాధ నగరపాలక సంస్థ" ప్రాథమిక పాఠశాలగా నామకరణము చేయుటకుగాను కౌన్సిల్ వారి అమోదము కొరకు వుంచబడిన కార్యాలయపు సూచన చదివి వినిపించడమైనది. (ఆర్.సి.కె1-16811/2011)

3/109- విజయవాడ నగరపాలక సంస్థలో యన్.యం.ఆర్. గా పనిచేయుచున్న శ్రీ ఎ.రామ చంద్రరావు, యన్.యం.ఆర్. తను విధులలో చేరిన తేదీ నాటికి ఐ.టి.ఐ. పాస్ అయినందున తనకు టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్ టైమ్ స్కేలును మంజూరు చేయవలసినదిగా కోరిన విజ్ఞప్తిని పరిశీలించిన పిదప ప్రభుత్వము వారు జి.ఓ.ఆర్.టి. నెం.1708 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంటు (D1) డిపార్టుమెంటు, తేది: 29-12-2011 నందు అతనికి టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్ మినిమమ్ టైమ్ స్కేలు మంజూరు చేస్తూ జారీ చేసిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచుచూ వారికి జి.ఓ. ప్రకారము టెక్నికల్ వర్క్ ఇన్స్పెక్టర్ మినిమమ్ టైమ్ స్కేలును మంజూరు చేయుటకుగాను అనుమతి కోరిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-5409/1993)

4/110-ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.25, ది.02-02-2012లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు కరువు భత్యము 29.96% నుండి 35.952% వరకు పెంచుతూ, ది.01-07-2011 నుండి 01-10-2011 వరకు ప్రావిడెంటు ఫండ్ ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-11-2011 నుండి ది.31-01-2012 వరకు నగదు రూపములో మరియు ఫిబ్రవరి, 2012 నెల నుండి జీతముతోపాటు పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు జి.ఓ. ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.C1-111204/2010).

5/111- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.32, ది.03-02-2012 నందు సూచించినట్లు డియర్నెస్ రిలీఫ్ 29.960% నుండి 35.952% వరకు పెంచుతూ, ది.01-07-2011 నుండి 31-01-2012 వరకు అరియర్సు చెల్లించుటకు మరియు ఫిబ్రవరి, 2012లో చెల్లించబడు పింఛను మార్చి, 2012 నెలలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.32, ది.03-02-2012 నందు సూచించినట్లు డియర్నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-16603/2006)

6/112- ధరఖాస్తుదారు శ్రీ సమ్మెట జగన్మోహనరావు గారు కబేళా రోడ్డు రామరాజ్య నగర్, విద్యాధరపురంలో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఆర్.ఎస్.నెం.4/11B1లోని తన స్థలంలో వాటర్ పైప్లైన్ వేసి, C.C.రోడ్డును వేసినందున తనకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించవలసినదిగా గతంలో కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, కబేళారోడ్డు, విద్యాధరపురం ఆర్.ఎస్.నెం.4/11లోని ధరఖాస్తుదారు శ్రీ సమ్మెట జగన్మోహనరావు గారి స్థలము 125.00 చ.గ.లు నుండి వాటర్పైప్ లైను మరియు C.C.రోడ్డు విజయవాడ నగరపాలక సంస్థ వారిచే వేయబడినది. సదరు రోడ్డును ప్రజలు చాలా కాలంగా ఉపయోగించుచున్నారు. సదరు స్థలము అనధికార లేఅవుట్లో వున్నది. సదరు అనధికార లేఅవుట్లోని ప్లాటుల మధ్య ప్రతిపాదిత 20'-0" రోడ్డు స్థలము 110.18 చ.గ.లు వున్నది. ధరఖాస్తుదారు తన స్థలమునకు ప్రత్యామ్నాయంగా సదరు రోడ్డు స్థలం కేటాయించవలసినదిగా కోరివున్నారు. దీనిపై విజయవాడ నగరపాలక సంస్థవారు ఆర్.సి.జి1-36900/04 ది.21.3.07గల ఎండార్స్మెంట్ ద్వారా మిగిలిన ప్లాటుల వారికి తెలుపుచూ 20'-0" వెడల్పు గల రోడ్డు స్థలము ధరఖాస్తుదారునికి ప్రత్యామ్నాయంగా కేటాయించుటకు బౌండరీలు మార్పు చేయుటకు వ్రాయబడినది.

గతంలో సదరు అనధికార లేఅవుట్ భూమి యజమాని శ్రీ పాశం కోటేశ్వరరావు S/o. రామస్వామి మరియు వారి కుమారుడు శ్రీ పాశం వెంకట రామారావు ది.15.11.1985న NJS పేపర్ పై వ్రాయుచూ,

ఐటం నెం.2లోని స్థలము 49’-2” మరియు 50’-0” పొడవు మరియు 20’-0” వెడల్పు గల 110.18 చ.గ.ల స్థలము విజయవాడ నగరపాలక సంస్థ వారికి ప్రజా ప్రయోజనాల నిమిత్తం స్వాధీన పరచడమైనది. ప్రస్తుతం నేలపై ప్రతిపాదిత రోడ్డు స్థలము మరియు ప్రక్కన గల ప్లాటులు, ఖాళీగా వున్నవి.

సదరు ప్రత్యామ్నాయ స్థలము విషయమై ధరఖాస్తుదారు శ్రీ సమ్మెట జగన్‌మోహనరావు విజయవాడ నగరపాలక సంస్థపై గతంలో దావా వేసియున్నారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారి అభిప్రాయం (Opinion) ప్రకారం మరియు ఉన్నతాధికారుల ఉత్తర్వులు ప్రకారం O.S.No.450/08లోని పిటీషనర్ అయిన శ్రీ సమ్మెట జగన్‌మోహనరావు గారిని సంప్రదింపుల కొరకు పిలవగా ధరఖాస్తుదారు ప్రతిపాదిత 20’-0”ల రోడ్డుగావున్న స్థలము ప్రత్యామ్నాయంగా తనకు అప్పగించవలసినదిగా కోరివున్నారు. సదరు స్థలము, నిర్మాణాలు వున్న స్కెచ్ పరిశీలన నిమిత్తం వుంచడమైనది. ధరఖాస్తుదారు శ్రీ సమ్మెట జగన్‌మోహనరావు దావా నెం.O.S.450/08లోని కోర్టు వారి ఉత్తర్వులు అమలు చేయుటకుగాను కోర్టులో E.P.ని దాఖలు చేసియున్నారు.

ది.3.2.12న జరిగిన కోర్టు వాయిదాలో గౌ|| జడ్జి గారు O.S.నెం.480/08, E.P.No.288/09లో 7 రోజులలో పిటీషనర్‌కు అనుకూలంగా విషయం పరిష్కరించవలసినదిగా ఆదేశించుచూ E.P.కేసు ది.10.2.12కి వాయిదా వేసియున్నారు.

ఇందుపై ధరఖాస్తుదారు శ్రీ సమ్మెట జగన్‌మోహన్‌రావు గారికి కబేళా రోడ్డు, విధ్యాధరపురంలోని R.S.No.4/11Bలోని వారి స్థలములో వాటర్ పైప్‌లైన్ మరియు C.C.రోడ్డు వేసినందున ప్రత్యామ్నాయంగా అదే అనధికార లేఅవుట్‌లో ప్రతిపాదిత రోడ్డు క్రింద స్కెచ్‌లో చూపిన 110.18 చ.గ.ల స్థలము అప్పగించుటపై / కేటాయించుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.(ఆర్.సి.జి1-36900/04)

7/113- శ్రీ ఎల్.రాజగోపాల్ గారు, M.P. విజయవాడ వారు ప్రముఖ తెలుగు రచయిత, పాత్రికేయులు అయిన శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారి విగ్రహం మరియు ప్రముఖ కవి మరియు రచయిత అయిన సురవరం ప్రతాప్ రెడ్డి గారి విగ్రహాలను తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై ఎగ్జిక్యూటివ్ అధారిటీ వారి సూచనపై సదరు లేటు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మరియు లేటు శ్రీ సురవరం ప్రతాపరెడ్డి గార్ల విగ్రహాలను రాజీవ్ గాంధీ పార్క్ ఎదురుగా కృష్ణానది కట్ట (బండ్)పై శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం ప్రక్కన ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.

కావున రాజీవ్ గాంధీ పార్క్ ఎదురుగా కృష్ణానది కట్టపై (బండ్) శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ప్రక్కన స్కెచ్‌లో చూపిన విధంగా శ్రీ లేటు నార్ల వెంకటేశ్వరరావు మరియు లేటు శ్రీ సురవరం ప్రతాప్ రెడ్డి గార్ల విగ్రహాలను సదరు విగ్రహాల కమిటి వారి స్వంత ఖర్చుపై మరియు జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదంనకు లోబడి అనుమతి మంజూరు చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-102609/12)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.16-02-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/114 -కమీషనరు మరియు డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారు ఆర్.ఓ.సి. నెం.6267/CDMA/13thFC /ADPS/10/H3, Dt: 05-12-11 నందు విజయవాడ నగరపాలక సంస్థకు 2012-13 సంవత్సరమునకు 13వ ఆర్థిక సంఘు నిధులు రూ.1733.75 లక్షలు మంజూరు చేసినారని తెలియపరచుచూ, 2012-13 సంవత్సరమునకు ఏన్యువల్ డెవలప్‌మెంట్ ప్లాను 'Sanctioning and Monitoring' కమిటీ వారి ఆమోదము కొరకు పంపవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి ప్రియాంబుల్ సి.ఆర్. నెం.106, dt:02-02-2012 లో 2012-13 సంవత్సరమునకు 13వ ఆర్థిక సంఘు నిధులు రూ.1854.00 లక్షలకు ఆమోదించినారు. తదుపరి Director General State Disaster, Response and Fire Services, AP, Hyderabad, Vide D.O.Letter No.8891 / B1 / 2010-VJA,dt:24-01-2012 వారు 2012-2013 కు సంబందించి ఏన్యువల్ డెవలెప్‌మెంట్ ప్లాన్ క్రింద రూ.180.87 లక్షలకు ప్రతిపాదనలు పంపినారు. ఈ ప్రతిపాదనలు 2012-2013 సంవత్సరములో ఏన్యువల్ డెవలప్‌మెంట్ ప్లానులో చేర్చవలసినదిగా కోరియున్నారు. మరియు డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారు డిబేస్‌కు రూ.11.52 లక్షలు మరియు సర్వీస్ లెవల్ బెంచ్ మార్కింగు రూ.4.95 లక్షలు చేర్చవలసినదిగా తెలియజేసినారు. ఈ మూడు అదనపు ప్రతిపాదనలు రూ.197.34 లక్షలు అగును. కావున ఈ ప్రతిపాదనలను చేర్చుట వలన రెండు పనులను తొలగించి ఈ క్రింది విధముగా 2012-13 సంవత్సరమునకు **రివైజ్డ్ ఏన్యువల్ డెవలప్‌మెంట్ ప్లాను** ప్రతిపాదించడమైనది.

| వ. నెం | పని వివరము | 13th వ ఆర్థిక సంఘుము నిధుల నుండి 2012-13 సంవత్సరమునకు సంబందించిన ఖర్చు | నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి అగు ఖర్చు | అంచనా విలువ లక్షలలో |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| **1** | **డిబేస్** | | | |
| | డబుల్ ఎంట్రీ అకౌంటింగ్ | 4.95 | | 4.95 |
| **2** | **సర్వీస్ లెవల్ బెంచ్ మార్కింగు** | 11.52 | | 11.52 |
| **3** | **అగ్నిమాపక శాఖ మరియు నివారణ పనులు** | 180.87 | | 180.87 |
| **4** | డ్రెయిన్స్ | | | |
| A | వించిపేట ఏరియా నందు గల పెద్ద సత్తార్ రోడ్ లోని గాంధీ బొమ్మ నుండి నైజాం గేటు వరకు డ్రైన్ నిర్మాణము. | 127.00 | | 127.00 |
| B | బైపాస్ రోడ్ నందు ఆర్.టీ.సి. వర్క్ షాపు రోడ్ మరియు జోజి నగర్ మధ్యలో బాక్స్ కల్వర్ట్ నిర్మాణము. | 70.00 | | 70.00 |
| C | ఆర్.టీ.సి. వర్క్ షాపు స్థలము దగ్గర అండమాని బ్రహ్మయ్య వీధిలో డ్రైన్ నిర్మాణము. | 40.00 | | 40.00 |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| D | క్రైస్తవుల శ్మశాన వాటిక నుండి బైపాస్ రోడ్ వరకు ఆర్.టీ.సి. వర్క్ షాపు రోడ్ తూర్పు వైపు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణము | 80.00 | | 80.00 |
| E | కే.టి. రోడ్ నందు తూర్పు దిశగా కె.ల్.రావు నగర్ ఫైర్ స్టేషన్ నుండి నాగమ్మ సత్రం వరకు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణము. | 42.00 | | 42.00 |
| F | గాంధీ కొండ దగ్గర రైల్వే ట్రాక్ క్రింద నెహ్రూ రోడ్ నుండి తూర్పు దిశగా ఉన్న రైల్వే స్టేషన్ వరకు అవుట్ ఫాల్ డ్రైన్ రిపేరు చేయుట | 70.00 | 45.00 | 115.00 |
| G | సబ్ - కలెక్టరు ఆఫీసు ఎదురుగా ఉన్న రిజర్వాయరు కాంపౌండును బందరు కాలువ దగ్గర దక్షిణ దిశన ఆర్.సి.సి. రిటైనింగ్ వాలు నిర్మాణము. | 90.00 | | 90.00 |
| H | కండ్రిక ప్రాంతములో స్టార్మ్ వాటర్ పంపింగ్ స్టేషన్ అభివృద్ధి చేయుట | 108.41 | 49.59 | 158.00 |
| | **సబ్ టోటల్** | 627.41 | 94.59 | 722.00 |

| | | | | |
|---|---|---|---|---|
| **5** | **మంచినీటి సరఫరా అభివృ ద్ధి** | | | |
| A | ఎక్సెల్ ప్లాంటు నందు 1500 కె.లీ. సామర్థ్యం గల ఆర్.సి.సి. రిజర్వాయర్ నిర్మాణము | 200.00 | | 200.00 |
| B | ఎర్రకట్ట మీద పాత 800 యం.యం. డయా పి.యస్.సి. పైపు లైను స్థానములో నూతన 800 యం.యం. డయా పైపు లైను నిర్మాణము. | 192.00 | | 192.00 |
| C | యస్.ఆర్.ఆర్. కళాశాల వద్ద 1500 కె.ల్. సామర్ధ్యం గల ఆర్.సి.సి. రిజర్వాయర్ నిర్మాణము | 200.00 | | 200.00 |
| D | గులాం మొహిద్దీన్ నగర్ నందు 750 కె.లీ. సామర్ధ్యం గల GLSR నిర్మాణము. | 89.00 | | 89.00 |
| E | హెడ్ స్లూయిజ్ దగ్గర ఇన్ టేక్‌వెల్ నిర్మాణము | 150.00 | | 150.00 |
| F | రామలింగేశ్వర నగర్ 10 MGD ప్లాంటు నందు 180 HP సామర్థ్యం గల వెర్టికల్ టర్బైన్ పంపు సెట్లు ఏర్పాటు చేయుట | 48.00 | | 48.00 |
| G | గుప్తా కళ్యాణ మండపము దగ్గర 1500 కె.లీ. సామర్ధ్యం గల ఆర్.సి.సి. రిజర్వాయర్ బేలన్సు పని చేపట్టుట | 30.00 | | 30.00 |
| | **సబ్-టోటల్** | 909.00 | | 909.00 |
| | **గ్రాండ్ టోటల్** | **1733.75** | **94.59** | **1828.34** |

ప్రభుత్వము వారు మంజూరు చేసిన మొత్తము రూ.1733.75 లక్షలకు గాను ప్రతిపాదించిన రూ.1828.34 లక్షలకు అగు అదనపు మొత్తము రూ.94.59 లక్షలు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు 2012-2013 సంవత్సరపు 13వ ఆర్థిక సంఘము నిధులతో చేపట్టుటకు **'రివైజ్డ్ ఏన్యువల్ డెవలప్‌మెంట్ ప్లాను'** మొత్తము రూ.1828.34 లక్షలు ఆమోదము కొరకు మరియు ప్రతిపాదనలు ప్రభుత్వము వారికి పంపుట కొరకు వ్రాసిన ప్రియాంబుల్ కౌన్సిల్ వారి ముందు చదవడమైనది. (ఆర్.సి.వి.1-144464/10)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ 2012-2013 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.25-02-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచడమైనది.**

నగరపాలక సంస్థ కార్యాలయము
విజయవాడ, తేది.24-02-2012

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ

1/115- విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ ప్రాధమిక మరియు ఉన్నత విద్యా నిధులు కమీషనరు గారిచే 2011-2012 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2012-2013 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు తయారు చేయబడి, ఇందుతో ఉంచబడిన ఆదాయ, వ్యయముల పట్టిక ప్రకారము స్థాయీ సంఘము వారిచే ది.25-02-2012వ తేదీ గల తీర్మానము నెం.778 నందు ఆమోదించబడిన బడ్జెట్ అంచనాలను కార్పోరేషన్ చట్టము నందలి సెక్షను-185 ననుసరించి, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి.బి19 -142654 / 2011 ).

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

<u>తేది. 27-02-2012</u>

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

డి.09-02-2012న, డి.16-02-2012న జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశముల తీర్మానములు మరియు డి.25-02-2012న జరిగిన కౌన్సిల్ బడ్జెట్ సమావేశపు తీర్మానము ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

### డి.09-02-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/107 - ఆమోదించడమైనది.

2/108 - ఆమోదించడమైనది.

3/109 - రికార్డు చేయడమైనది.

4/110 - రికార్డు చేయడమైనది.

5/111 - రికార్డు చేయడమైనది.

6/112 - ఆమోదించడమైనది.

7/113 - తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రము నందు ఏర్పాటుకు ఆమోదించడమైనది.

### డి.16-02-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానము

1/114 - ఆమోదించడమైనది.

### డి.25-02-2012న జరిగిన కౌన్సిల్ (బడ్జెట్ 2012-13) తీర్మానము

1/115 - ఆమోదించడమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //